

# ఈ దేశంలో ఓ సగటు కథ

## భాష్యం రాజేశ్వరరావు

జగన్నాథం విసురుగా లేచి నిలబడ్డ ను!
తన వెనుకనున్న కుర్చీని ఎడ చేత్తో తోసి పారేశాడు.

ఎదురుగా వున్న డైనింగ్ టేబిల్ మీది ప్లేటులోని భోజనంవంక ఒక్కక్షణం చూ డు.

"చికెన్ఏదీ? చికెన్!....అంటే  ర్థమయిందా? కోడి! కోడిమాంసం!" ముద్దగా మాట్లాడుతూ భార్యవంక ఆగ్రహంగా చూశాడు.

జానకి బిత్తరపోయి అతని  క చూస్తూ గోడకు ఆనుకుని నిలబడిపోయింది.

"వినబడుతోందా?" అడిగేడు మ .

జానకి వినబడుతోందన్నట్లు తల  పింది.

"మరి!....అర్థమవుతోందా?"

మరో పర్యాయం మౌనంగా తలవూఫింది జానకి.

"నీకు మధ్యాన్నం చెప్పేనా?-లేదా?"

"చెప్పేరు!" తలదించుకుని కాలిబొటనవేలితో నేలమీద రాస్తూ అంది.

"మరి, వండలేదేం?" డైనింగు టేబిలుమీద చేత్తో చరిచి మరీ అడిగేడు జగన్నాథం.

"సాయంకాలం పనిమనిషి రాలేదు. బజారు నుండి చి న్ తీసుకురావటానికి ఎవ్వరూ లేరు. అందుకని వండలేదు! రేపు తప్పకుండాచేస్తాను!" సంజాయిషీ చెప్పుకుంది జానకి.

"మరి మాట్లాడకు! నేను వండమంటే ఆరు నూరయినా వండాలి! అంతే! అది రూలు! అర్థమయిందా?" మొండిగా అన్నాడు.

"అర్థమయింది!"

"వండలేదేం, మరి!" మళ్ళీ మొదటికొచ్చేడు జగన్నాథం.

జానకి అతనివంక రెండు క్షణాలు చూసింది, ఆమెకు ఏం మాట్లాడాలో పాలుపోలేదు. అతని మొండితనం చూస్తే ఆమెకు మతిపోతోంది.

జగన్నాథం కోపంగా ఎదుటి ప్లేటును తోసేశాడు., అది వెళ్ళి గోడకు తగిలి పెద్ద శబ్దంతో నేలమీద పడిపోయింది. ప్లేటులోని అన్నమంతా నేలమీద చెల్లాచెదురయింది. ప్రక్కప్లేటులోని కూర, చట్నీ డైనింగు టేబిల్ మీద చిందరవందరగా పడిపోయాయి.

జానకి కంట్లో నీళ్ళు తిరిగేయి!!

రాత్రి పన్నెండు గంటలవరకూ భర్తకోసం ఎదురుచూసి అన్నం వడ్డిస్తే ఆఖరికి మిగిలి  ఇదా!

జగన్నాథం విసురుగా నడవబోయి, ..

పోయి టేబిలు పట్టుకుని నిలదొక్కుకున్నాడు. తరువాత మెల్లగా గోడ ఆసరా చేసుకుని బెడ్ రూమువైపు నడవబోయాడు. అతనికి అడుగులు పడటంలేదు. నాలుగడుగులు వేసి కుప్పగా కూలి పోయాడు.

జానకి గబగబా అతనివైపుకు వెళ్ళి అతడి భుజాలుపట్టుకుంది.

"వదులు! నాకేం పర్వాలేదు! మరీ అంత ఎక్కువతాగలేదులే!" అంటూ ఆమెచేతులు తియ్య బోయాడు జగన్నాధం. అంతలో భళ్ళున వాంతి చేసుకున్నాడు.

జానకి అతణ్ణి రెండుచేతులతోనూ అలాగే పట్టుకుంది.

ఆ దుర్వాసన భరించటం మహా కష్టమయి పోయింది ఆమెకు! జన్మలో అలాంటి వాసన తాను భరించలేదు. మెల్లగా అతణ్ణి లేవదీసి వాష్ బేసిన్ దగ్గరకు తీసుకువెళ్ళి నోరూ, ముఖం కడిగింది. తడి తువ్వాలుతో చొక్కా శుభ్రం చేసింది.

జగన్నాధం మరి మాట్లాడలేదు!

ఆమె తన ఒళ్ళు తుడుస్తూవుంటే ఆమె భుజాలు పట్టుకుని మౌనంగా నిలబడ్డాడు.

తరువాత జానకి అతణ్ణి నడిపించుకొనివెళ్ళి బెడ్ మీద పడుకోబెట్టి ఫేన్ వేసింది. పడుకున్న రెండు నిమిషాల్లోనే పెద్ద గురకతో నిద్రలోకి జారి పోయాడు జగన్నాధం.

జానకి అతనివంక చూసి దీర్ఘంగా నిట్టూర్చింది!

గదినుంచి బయటకువచ్చి తలుపులు దగ్గరగా వేసి వరండాలోని కుర్చీలో కూలబడింది.

బయట ఆవరణలోంచి చల్లటి గాలి వీస్తోంది. ప్రకృతి మసక వెన్నెలలో స్నానం చేస్తోంది. కొంతసేపు శూన్యంలోకి చూస్తూ వుండిపోయింది జానకి.

తను కాపరానికి వచ్చి ఈవేళకి ఎనిమిది రోజు లయింది.

ఈ ఎనిమిది రోజుల్లోనూ భర్త తాగి ఇంటికి రావటం ఇది నాలుగోసారి!

కాని ఇంత అన్యాయంగా మాత్రం ఇంతకు ముందు ప్రవర్తించలేదు. వాంతి చేసుకునేటంతలా తాగలేదు.

తాగొచ్చిన మొదటిరోజున-అదే తాను కాప రానికి వచ్చిన రెండో రోజున-ఆఫీసర్లతో పార్టీ అయిందన్నాడు!

రెండోమాటు ఫ్రెండ్స్‌తో తప్పనిసరి అయిం దన్నాడు!!

మూడోసారి మరేదో సాకు చెప్పేడు!

ఈవేళ ఆ సాకు కూడా వినిపించలేదు!

పైగా చికెన్ వండనందుకు భోజనం నేలపాలు చేశాడు.

సుమారు రెండు నెలల క్రితం జగన్నాధంతో తన పెండ్లిచూపులు జరిగేయి. ఆనాడు అతడు నవ్విన చిరునవ్వుకు పరవశించిపోయింది జానకి. పెళ్ళిపీటలమీద ఎంతో గర్వంగా కూర్చుని మిత్రు రాళ్ళవంక చూసింది తన అదృష్టానికి మురిసి పోతూ!

పెళ్ళికి ముందే జగన్నాథం తాగుతాడని తెల్సింది. "ఈ రోజుల్లో అదొక ఫేషనులే!" అని మాత్రం సరిపెట్టుకుంది. కాని, ఫలితం ఇంత అన్యాయంగా వుంటుందని మాత్రం ఊహించలేక పోయింది.

ఇప్పుడు చింతించి లాభంలేదు!

భర్తను దారిలోకి తెచ్చుకునేందుకు యత్నిం చాలిగాని, నిరాశపడి లాభంలేదనుకుంది జానకి!

కాని అదెంతవరకు సాధ్యం?

జానకి మనసు అస్తవ్యస్తమయిన ఆలోచన లతో నిండిపోయింది.

మెల్లగా లేచి డైనింగ్ టేబిలు శుభ్రంచేసి బెడ్ రూంలోకి వచ్చింది.

పెద్దదీపం ఆర్పి నేలమీద రెండు తలగడాలు పడేసుకుని నడుం వాల్చింది!

ఉదయాన్నే లేచి తలంటు పోసుకుని డ్రెసింగ్ టేబిల్ వద్ద కూర్చుని "డ్రైయర్"తో తల ఆరబెట్టు కుంటోంది జానకి! ప్రక్కనున్న టేప్ రికార్డరు లోంచి శాస్త్రీయ సంగీతం మంద్రస్థాయిలో విని పిస్తోంది. అప్పుడే ముఖం కడుక్కొని తువ్వాలుతో తుడుచుకుంటూ ఆమె వెనుకగా వచ్చి నిలబడ్డాడు జగన్నాధం!

"సారీ! జానీ!" అన్నాడు మెల్లగా.

జానకి మాట్లాడలేదు.

"....రాత్రి పశువులా ప్రవర్తించేనుకదూ!" జానకి భుజంమీదచెయ్యివేసి అనునయంగా రాస్తూ అన్నాడు.

జానకి ఏమీ మాట్లాడలేకపోయింది.

ఆమెకు రాత్రి జరిగిన విషయమంతా జ్ఞప్తికి వచ్చింది. ఏడవబోయి తమాయించుకుంది, భర్త తన భుజాలను మృదువుగా నొక్కుతూవుంటే పర వశించిపోయింది. అద్దంలో అందమయిన భర్త ప్రతిబింబం చూస్తూ మధురోహల్లో తేలిపోయింది.

పట్టుకుచ్చులా మెత్తగా నిగనిగలాడే తన నల్లని కురుల్ని భర్త సవరిస్తూవుంటే తన్మయ త్వంతో జానకి కళ్ళు మూతలు పడ్డాయి. మెల్లగా తన కుడిబుగ్గతో అతని చేతిని భుజంమీద అదిమి పట్టి వేళ్ళను పెదాలతో స్పృశించింది.

"సారీ! జానీ! ఇంకెప్పుడూ తాగను! నీ నల్లని అందమయిన కురులమీద ఒట్టేసి చెబుతున్నాను" గొణుగుతున్నట్లు ఆమె చెవికి తన నోరు ఆన్చి మెల్లగా అన్నాడు జగన్నాధం.

"పర్వాలేదండీ! కూర్చోండి! కాఫీ తీసుకు వస్తాను!" అంటూ తృప్తిగా లేచి వంటింట్లోకి నడిచింది జానకి.

○ ○ ○

"ఏమిటిది? వంకాయకూరా? వరిగడ్డా! ఛీ!" అంటూ ఎదరనున్న కంచాన్ని కాలుతో తన్నేసి పీటమీదనుండి లేవబోయి ప్రక్కకు పడ్డాడు జగ న్నాధం. కంచంలోని కూర అన్నం చిందరవంద రగా నేలమీద పడిపోయాయి.

కప్పులోని మజ్జిగ నేలపాలయింది. మెల్లగా లేచి చేతులు గోడకు ఆన్చి నిలబడ్డాడు జగన్నా ధం తూలుతూ అడుగులు వేసుకుంటూ జానకి దగ్గరకు వచ్చాడు.

"ఏం....ముండా! చికెన్ వండలేదేం?" ముక్క లేకుండా మనకి ముద్ద దిగదని తెలీదా?...అహ! తెల్దా?" మాటలు తడబడుతున్నాయి. దగ్గరగా వస్తే భరించలేని వాసన.

"తెలుసు!"

"మరి వండలేదేం?"

"డబ్బులు చాల్లేదు. తెచ్చిన జీతమంతా మొదటి తారీకుతోటే అయిపోతే నెలాఖరులోకూడా చికెన్ కావాలంటే ఎలా వస్తుంది?" అసహనంగా అంది జానకి.

"ఎలా వస్తుందో నాకనవసరం! నువ్వొండాలి! అది రూలు. అంతే!" అంటూ జానకి జుత్తు పట్టు కుని గట్టిగా గుంజాడు. అతనిచేతుల్లోంచి కురుల్ని విడిపించుకుంటూ అతనివంక అసహ్యంగా చూసింది జానకి. అదేమీ తనకు పట్టనట్లు తూలుతూ గది లోంచి వెళ్ళిపోయాడు జగన్నాధం.

జానకి దీర్ఘంగా నిట్టూర్చింది. చిందరవందరగా భుజాలమీద పడిన కురుల్ని ముడేసుకుని పీటతీసి వంటిల్లు శుభ్రంచేసింది. తరువాత కంచంలో నాలుగు మెతుకులు వడ్డించుకుని తిండి అయిందని పించింది. గదిలోకి వచ్చేసరికి జగన్నాధం గురక పెడుతూ నిద్రపోతున్నాడు.

క్షణంసేపు నిలబడి భర్త ముఖంలోకి చూసింది. ఎంతోసేపు అలా చూడాలని అనిపించ లేదు ఆమెకు. లైటార్పి వరండాలోనికి వచ్చింది. వరండా మెట్లమీద కూలబడి ఎదురుగా ఆకాశం వంక చూసింది. ఎక్కడా చందమామ కనిపించ టంలేదు. మబ్బులు ఆకాశంలో బాగా ముసురు కునివున్నాయి. అక్కడక్కడ ఒకటిరెండు తారలు మినుకు మినుకు మంటున్నాయి,

తుది మొదలు లేని దృశ్యాలు ముక్కలుగా తెగి కళ్ళముందు మెదిలాయి జానకికి! ఆలోచనలతో సతమతమవుతూ ఒంటరిగా చాలాసేపు కూర్చుంది అలాగే వుండిపోయింది.

మరునాడు ఉదయం తలంటుకుని తల ఆర బెట్టుకుంటోంది జానకి!

పక్కింటి రేడియోలోంచి భక్తిరంజని పాటలు వినిపిస్తున్నాయి.

ఎదురుగా గోడకువున్న చెక్కఅద్దంలో తన ప్రతిబింబం కనుపిస్తోంది.

కురులను ముందుకులాగి దువ్వుకుంటోంది జానకి.

అంతలోనే అద్దంలో భర్త ప్రతిబింబం కను పించింది... అతని కనురెప్పలక్రింద నల్లనినీడలు.

"జానకి కాఫీ పట్రా!" అన్నాడు చిరాగ్గా.

"గదిలో కూర్చోండి. కలిపి తెస్తాను!" అంది జానకి.

జగన్నాధం వెళ్ళిపోయాడు వెనుక నుండి.

జానకి భుజంమీదనుండి ముందుకు పడివున్న పొడుగాటి నిడువయిన తలవెంట్రుకలను పల్చగా విడదీసింది!

వాటినిండా ఎన్నో తెల్లవెంట్రుకలు వెండి తీగల్లా మెరుస్తున్నాయి!